అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 అక్టోబర్ 2022 పేజీలు : 04



# ప్రపంచానికి శాంతి మార్గం చూపిన మహాత్మా గాంధీ



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

ప్రపంచానికి శాంతి మార్గ ంచూపిన మహానీయుడు మహాత్మా గాంధీ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అహింసా శాంతి ద్వారా దేన్నైనా సాధించ వచ్చని ఆచరణలో నిరూపించిన ఘనత మహాత్మా గాంధీకి దక్కుతుందన్నారు. గాంధీజీ నాయకత్వంలో ప్రజా స్వామ్య పద్ధతిలో స్వాతంత్ర్య సాధన సాధ్యమైందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన బడుగు బలహీన వర్గాల సంక్షేమ అమలుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తూ మహానీయుని ఆశయాలను కొనసాగిస్తున్న ఘనతను సాధించారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు నేతలు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క ఇటుక పీకినా మీ పతనం తప్పదు

- ధర్మవరంలో 80 కోట్ల భూమిని వైసీపీ రౌడీలు, బ్రోకర్లు కాజేసే ప్రయత్నం చేస్తున్నారు
- 400 కుటుంబాలను బెదిరిస్తున్నారు.. సెంట్‌కు 18 లక్షలు ఇవ్వాలంటున్నారు
- ఇదే అంశంపై గతంలో పరిటాల రవి పోరాడారు. ఇప్పుడు బాధితుల కోసం నేనున్నా..
- వారి ఇంటిమీద వైసీపీ బ్రోకర్ల చేయి పడనివ్వను
- నేరుగా ఎమ్మెల్యే కేతిరెడ్డికి కూడా వార్నింగ్ ఇచ్చిన పరిటాల శ్రీరామ్



బాధితుల రికార్డులను పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం క్రైం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

400 కుటుంబాలు, సుమారు ఏడెమిది దశాబ్దాలుగా నివాసముంటున్నారు. ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. అలాంటి స్థలాన్ని మాది అంటే చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు. ఇది పరిటాల శ్రీరామ్ కొందరు నేతలకు ఇచ్చిన వార్నింగ్. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలోని ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 528/12లో ఉన్న భూమి విషయంపై తీవ్ర వివాదం ఏర్పడింది. ఇక్కడ సుమారు 5.8 ఎకరాల భూమిలో చాలా ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకున్నారు. ఇన్నేళ్ళుగా ఈ స్థలం మాది అన్న వారు లేరు. కానీ దాదాపు 70 ఏళ్ల తర్వాత ఈ స్థలాన్ని మేము కొన్నాం ఖాళీ చేయాలంటూ కొందరు వ్యక్తులు వచ్చారు. మీరు ఇళ్లు ఖాళీ చేసిపోతారా.. లేకుంటే సెంటుకు 18 లక్షలు ఇస్తారా అంటూ బెదిరిస్తున్నారు. ఇక్కడ సుమారు 400 మంది కుటుంబాలు జీవిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే బాధితులు కోర్టుకు కూడా వెళ్లారు. కానీ 80 కోట్ల వరకు విలువ చేసే ఆస్తిని కాజేసేందుకు నాయులు ఒత్తిడి చేస్తున్నారు. అంతేకాదు కొన్ని ఇళ్లకు విద్యుత్, వాటర్ కనెక్షన్ కూడా తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదివారం బాధితులను కలిశారు. ప్రస్తుతం నివాసముంటున్న స్థలాన్ని పరిశీలించారు. వారి వద్ద డాక్యుమెంట్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. పట్టణం నడిబొడ్డున ఉన్న కోట్ల రూపాయల స్థలాన్ని కాజేసేందుకు వైసీపీ బ్రోకర్లు, రౌడీలు తెరపైకి వచ్చారన్నారు. వారు ఎవరి బ్రోకర్లో, ఎవరు చెబితే వచ్చారో అందరికీ తెలుసన్నారు. రెండు తరాల నుంచి నివాసం ఉంటున్న ఇళ్లు అవి ఇప్పుడు ఖాళీ చేయండి అంటూ వస్తే ఉన్న ఫలంగా వారు ఖాళీ చేసి పోవాలా అని ప్రశ్నించారు. అసలు ఇదికోర్టులో ఉండగానే, విద్యుత్, వాటర్‌కనెక్షన్ ఎలా తొలగిస్తారని శ్రీరామ్ ప్రశ్నించారు. అధికారులు ఉండేది ప్రజలకు సర్వీస్ చేయడానికి కానీ బ్రోకర్లు, రౌడీలు చెప్పినట్లు వినడానికి కాదన్నారు. ఈ స్థలం మీద ఎవరికీ హక్కు లేదు. దీని కోసం అవసరమైతే ఎంత వరకైనా పోరాడుతానంటూ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఒక్క ఇటుక పీకినా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. దీనికి ఎమ్మెల్యే కేతిరెడ్డి మద్దతు పలికితే ఆయన కూడా దీనిని ఎదుర్కొంటారన్నారు. ఈ స్థలం విషయంలో గతంలో పరిటాల రవి అండగాఉన్నారని, ఇప్పుడు నేను వీరికి అండగాఉంటానని స్పష్టం చేశారు. ధర్మవరంలో టీడీపీ ఉన్నంత వరకు ఈ స్థలాన్ని ముట్టకునే ప్రయత్నం చేయలేరన్నారు.

### పథకాలు వద్దనిచాలా మర్యాదగా చెప్పారు :

తాడిమర్రి మండలం ఎం.అగ్రహారంలో గడపగడపకు కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యేతో నాకు మీ పథకాలు వద్దంటూ శివయ్య చెప్పిన సంఘటన మీద పరిటాల శ్రీరామ్ స్పందించారు. ఆయనకు ఎంత బాధ ఉంటే అలా అని ఉంటారని శ్రీరామ్ అన్నారు. ఆయన సమస్య ఏంటో తెలుసుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న ఇబ్బందులు గురిచేసి ఉంటేనే ఆయన ఇలా మాట్లాడుతారన్నారు. పథకాలు ఇచ్చామంటున్న వైసీపీ నాయకులు అవి వారి జేబుల్లోంచి ఇవ్వలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆయన చాలా మర్యాదగా సున్నితంగా తిరస్కరించారని, రానున్న రోజుల్లో ఇంకా ఇలాంటివి తీవ్ర స్థాయిలో చూస్తారన్నారు.

# అంగన్‌వాడీల్లో మీటింగుల గోల

- నెలలో 4, 5 దఫాలు సమీక్షా సమావేశాలు
- పర్యవేక్షణ చేసే అధికారులు కదిరి, అనంతపురంలో కాపురాలు
- ఎక్కడ ఉండి అయినా విధులు నిర్వహించవచ్చుని వివరణ ఇచ్చిన సిడిపిఓ
- కలెక్టర్ గారు కాస్త వీటిపై దృష్టి సారించరూ....



**కదిరి టౌన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

**సత్యసాయి జిల్లా ఓ సబ్‌డివిజన్ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధులలోని మండలాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు మీటింగుల గోలతో విలవిలాడిపోతున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

ప్రతి నెలలోనూ రమారమి మండలాల్లో మూడు మీటింగ్‌లు ప్రాజెక్టులో ఒక మీటింగ్‌ల నిర్వహణతో కార్యకర్తలు ఉసూరు మంటున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వాస్తవానికి నెలలో 4 ఆదివారాలు, 4 మీటింగులు, ఎమ్మెల్యే, మంత్రులు, ఇతర ఉన్నతాధికారుల పర్యటనలు ఉన్న నేపథ్యంలో కేవలం 15 రోజులు మాత్రమే కొన్ని చోట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఇతర సంక్షేమ పథకాల సభలు సమావేశాలకు కార్యకర్తలు హాజరవుతూ మరోవైపు తమ విధులలో బిజీగా గడుపుతూ ఉసూరుమంటూ కాలం వెల్లదీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్ధేశించిన కేంద్రాలలో తమ విధులను నిర్వహిస్తునా న్నరు. అయితే ఆ శాఖకు సంబంధించిన కొంత మంది ఉద్యోగలు పనిగట్టుకుని మరీ వారిని ఇతర పనులక పురమాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఎవరైనా వ్యతిరేకిస్తే వారిపై పరోక్షంగాను, ప్రత్యక్షంగాను కక్ష్యసాదింపు చర్యలు చేపడుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర రా ష్ట ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం, క్షేమం కోసం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రవేశపెట్టింది. అయితే అంగన్‌వాడీ కార్యకర్తలు అధిక సమయం సమావేశాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలలో వారిని అనుసంధానం చేస్తుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. మరీ ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయడానికి ఎంపిడిఓ, తహశీల్దార్, ఎంఈఓ, డాక్టర్లుతో పాటు మహిళాపోలీసు, వెల్ఫేర్‌అసిస్టెంట్, వెలుగు సిబ్బంది, వారి సొంత శాఖకు ఉద్యోగులు సైతం నెలలో 7రోజులు పాటు వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలనే సెంటర్‌లలో అంగన్‌వాడీ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుడడంతో ఆ సమయాల్లో పైన కనబరిచిన అధికారులు తనిఖీల నిమిత్తం వెల్లడంతో పిల్లలు, మహిళలు అంతంత మాత్రమే భోజనం తిని విసుక్కుంటూ వెళుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉదయం పూట సైతం అధికారులు వెళుతుండడంతో ఆసమయంలో పిల్లలను సంరక్షించాలో, అధికారులకు ఏ విధంగా సహకరించాలో విలవిలాడుతూ తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు, బాలామృతం, పాలు, గుడ్లు అందించేటప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులతోనే వాటిని పంపిణీ చేయాలని వారికి తీవ్ర ఒత్తిడి ఉంటోంది. సమీక్షా సమావేశాల పేరిటి వారు ప్రతి నెలలో 3, 4 సార్లు మండల కేంద్రానికి తమ గ్రామాల నుంచి రావాలంటే చార్జీలు వారినెత్తినే పెనుభారం పడుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జరగుతున్న ఈ విషయాలపై సంబంధిత సిడిపిఓను ప్రభాతవార్త వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనల మేరకు తాము ఎక్కడైనా ఉండి విధులను నిర్వహించవచ్చునన్నారు. స్థానికంగా పనిచేయాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు. కాగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి యన్‌టిఆర్ హయాంలోనే ప్రజలందరికి సకాలంలో ప్రభుత్వ సేవలు అందించాలన్న లక్ష్యంతో మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుండి నేటి వరకూ అధికారులు, ఇతర కిందిస్థాయి ఉద్యోగులు స్థానికంగానే ఉండి విధులు నిర్వహించాలన్న ప్రభుత్వ జీఓను విడుదల చేసింది. అయితే ఆ జీవోను తుంగలో తొక్కి అధికారులు ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పార్కింగ్‌తో పరేషాన్..!

- పార్కింగ్ స్థలంలో సర్వీస్ సెక్షన్ ఏర్పాటు
- రోడ్డుపైనే వినియోగదారుల వాహనాల పార్కింగ్
- నిబంధనలు గాలికి వదలి వ్యాపారమే లక్ష్యంగా హీరో షోరూం యాజమాన్యం



షోరూం ముందు రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేసిన దృశ్యం



సర్వీసు సెక్షన్‌కు వాడుకుంటున్న పార్కింగ్ స్థలం ఇదే

**హిందూపురం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

పట్టణంలో ట్రాఫిక్ రోజురోజుకు పెరుగుతోంది. దీనికితోడు వాహనాల వినియోగం అంతకంతకు పెరుగుతుండడంతో వాటి నిలుపుదలకు సరైన ప్రదేశంలేక రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. పట్టణంలోని ద్విచక్రవాహనాలతో పాటు కార్ల సంఖ్య పెరుగుతోంది. కానీ వాహనాలకు అనుగుణంగా పార్కింగ్ సదుపాయం కనిపించడంలేదు. వ్యాపారుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో పట్టణంలోని ప్రధాన రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ పట్టణంలోని గురునాథ థియేటర్ వద్ద వున్న సాయితేజ హీరో షోరూం యాజమాన్యం రోడ్డునే పార్కింగ్ స్థలంగా మార్చారు. నిబంధనల ప్రకారం షోరూం ఏర్పాటు చేసే ముందు వాహనాల పార్కింగ్ స్థలం చూపితేనే సంస్థ నుండి, మున్సిపాలిటీ నుండి అనుమతులు వస్తాయి. అయితే హీరోషోరూం యాజమాన్యం స్టోర్ రూము పక్క భాగాన వున్న స్థలాన్ని పార్కింగ్ స్థలంగా చూపించి అనుమతులు పొందిన అనంతరం అందులో వాహనాల సర్వీస్ సెక్షన్ ఏర్పాటు చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ పార్కింగ్ వున్న స్థలాన్ని వారే సర్వీసింగ్ కొరకు వినియోగించుకుంటుండడంతో షోరూంకు వచ్చే వాహనదారులు రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. పట్టణంలో నిత్యం వాహనాల రద్దీ వుండే రోడ్లలో ఇదొక్కటి. అసలే ట్రాఫిక్ సమస్యలు దానికి తోడు వ్యాపారులు రోడ్లనే పార్కింగ్ స్థలాలుగా మార్చేస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇదే విషయంపై షోరూంకు పార్కింగ్ స్థలం ఎక్కడ వుందంటూ షోరూం యజమానిని ప్రభాతవార్త వివరణ కోరగా పక్కనే వున్న సర్వీసు సెక్షన్ స్థలాన్ని చూపించారు. అయితే వినియోగదారుల వాహనాలు అక్కడ కాకుండా రోడ్లపై పార్కింగ్ చేసి వుండడంతో వినియోగదారుల వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలని సదరు షోరూం సిబ్బందిని ఆరా తీయగా రోడ్డుపైనే పార్కింగ్ చేసుకోవాలన్నారు. అనుమతి వున్న పార్కింగ్ స్థలంలో వినియోగదారుల వాహనాలు అనుమతించమని రోడ్డుపైనే నిలుపుకోవాలంటూ వారు బదులిచ్చారు. షోరూం యాజమాన్యం అధికారింగా అనుమతుల కోసం పార్కింగ్ స్థలం చూపిస్తూ రోడ్డుపై ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయిస్తున్నారు.

### పార్కింగ్ స్థలం తప్పనిసరిగా ఉండాల్సిందే : మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు

పార్కింగ్ స్థలం తప్పనిసరిగా వుండాలని పార్కింగ్ స్థలం కేవలం ప్రజల కోసమేనని షోరూం వారు వనియోగించుకునేందుకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు.

# విద్యార్థుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

-మనబడి నాడు-నేడు క్రింద కళాశాలలు, పాఠశాలల రూపురేఖలు మారుస్తాం



భూమిపూజచేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీదర్ రెడ్డి




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**కొత్తచెరువు, అక్టోబర్‌న 02, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నారని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం మనబడి నాడు-నేడు మరియు గాంధీ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మనబడి నాడు-నేడు క్రింద ఒక కోటి 30 లక్షల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. కళాశాల ప్రహరీగోడ, పేయింటింగ్, అధ్యాపకులు, విద్యార్థుల కొరకు వస్తుసామాగ్రికోసం గ్రీన్ బోర్డు మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, చిన్నపెద్ద పనుల కోసం ఈ నిధులను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే భూమి పూజ చేసి మొక్కలు నాటారు. ఈ సదర్బంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని వారి విద్యాభ్యున్నతికి దోహదపడాలని, కళాశాలకు, అధ్యాపకులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అగ్రిబోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి వైస్ ఎంపిపి గంగరాజు, పుట్టపర్తి మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ రెడ్డప్పరెడ్డి, నాగరాజు, ఎంపిటిసి సాంబశివారెడ్డి, కేశాపురం సర్పంచ్ నరేంద్ర రెడ్డి, వైస్‌ఎంపిపి గంగరాజు, వాల్మీకి శంకర్, రామచంద్ర, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న గోనుగుంట్ల దంపతులు





ఆలయాలలో పూజలు నిర్వహిస్తున్న గోనుగుంట్ల దంపతులు

**ధర్మవరం టౌన్; అక్టోబర్ 2 ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ దంపతులు పలు ఆలయాలను సందర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సరస్వతి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో ఆర్యవైశ్య ప్రముఖులు పుష్పగుచ్చాలతో వారిని ఆలయంలోకి ఆహ్వానించారు. అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు సాంప్రదాయం ప్రకారం వారికి ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహానికి సైతం వారు పూజలు నిర్వహించి ఆశీస్సులు అంజేశారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారి కథను వినిపించారు. అనంతరం వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించగా సూర్యప్రభ అలంకరణలో ఉన్న శ్రీవారు దర్శనం ఇచ్చారు. అక్కడ అర్చకులు గోనుగుంట్ల దంపతుల పేరిట స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి వేడుకలకు మరింత ప్రత్యేకతను చాటారు. గాయత్రి దేవి ఆలయంలోని అమ్మవారిని వారు దర్శించుకున్నారు. రుత్వికులు గోనుగుంట్ల దంపతులకు సాంప్రదాయ రీతిన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆ దంపతులను సత్కరించారు. అనంతరం గోనుగుంట్ల మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. వారి వెంట పెద్దసంఖ్యలో అనుయాయులు ఉన్నారు.

# నిస్వార్థ సేవలు అందించిన గాంధీజీ, లాల్‌బహాదూర్ శాస్త్రిలను ఆదర్శంగా తీసుకోవాలి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్



గాంధీజి, లాల్‌బహాదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:**

నిస్వార్థ సేవలతో భారతజాతీకి స్వాతంత్రం సమూపార్జించిన స్వర్గీయ జాతిపిత మహాత్మాగాంధీ, స్వర్గీయ ప్రధాని లాల్‌బహాదూర్ శాస్త్రిలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, సమమాజంలో రోజురోజుకు హింస పెరిగిపోతోందని, యువత హింసను విడనాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అహింసతో స్వాతంత్ర్యం సమూపార్జించిన మహానీయుడు గాంధీజీ అన్నారు. మహాత్మాగాంధీ పదవులను త్యజిస్తే, లాల్ బహదూర్ శాస్త్రి నిస్వార్థ రాజకీయాలతో తాను అలంకరించిన పదవులకే వన్నె తెచ్చాని కొనియాడారు. ఆమహనీయులను స్మరించుకుంటూ వారు చూపి బాటలో నడిచి దేశానికి నిస్వార్థ సేవలు అందించినప్పుడే వారికి నిజమైన నివాళులర్పించిన వారమౌతమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, మీసేవ తహశీల్దార్ గోపాలకృష్ణ, అనుపమ, వెంకటనారాయణ, వివిధ సెక్షన్‌ల సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

Srinivasa Ramanujan Institute of Technology
(AUTONOMOUS)
Affiliated to JNTUA & Approved by AICTE
Accredited by NAAC with 'A'Grade& Accredited by NBA (CSE, ECE & EEE)
Rotarypuram Village, B K Samudram Mandal, Ananthapuramu - 515701.
Cell: 7893005519, 9515611111, website: www.srit.ac.in

NOTIFICATION FOR ADMISSION INTO I B.TECH. UNDER CATEGORY-B (MANAGEMENT) NON-NRI SEATS FOR THE ACADEMIC YEAR 2022-23

Applications for Non-NRI Category B seats in B. Tech for AY 2022-23 are available in the college office. Last date for submission of applications is 10-10-2022

COUNSELING CODE: SRIT

| B.Tech Courses | CIV | EEE | MEC | ECE | CSE | CSD | CSM |
|---|---|---|---|---|---|---|---|
| Sanctioned Intake | 60 | 120 | 60 | 120 | 120 | 120 | 120 |
| Category-B Non NRI Seats | 18 | 36 | 18 | 36 | 36 | 36 | 36 |
| Tuition Fee in Rs. | 50,200 | 50,200 | 50,200 | 1,50,600 | 1,50,600 | 1,50,600 | 1,50,600 |

